## తొలిమాట

పెళ్ళిచేసి చూడు, ఇల్లు కట్టి చూడు అన్నారుకాని, చీరకట్టి చూడు అనలేదు. చీర కట్టడంలో కూడా మెలకువలున్నాయిట మరి!

-సంపాదకులు, మే 1968

# చీరకట్టు చూడు

ముకుందరావుకు ముళ్ళ మీద కూచున్నట్టుగా ఉంది. కుర్చీ లోంచి లేచి, గదిలో ఆ మూలనుంచి ఈ మూలకీ, ఈ మూలనించి ఆ మూలకీ తిరగడం ప్రారంభించాడు. గోడగడియారం గోళ్ళు గిల్లుకుంటూ టిక టిక లాడుతోంది. చూసి చూసి అతగాడికి మరీ చిరాకేసింది.

"రామామణీ!" అని పిలిచాడు.

లోపల్నించి సమాధానం రాలేదు.

"బంగారుపిచ్చుకా!" అని అరిచాడు.

అయినా రవంతయినా అలికిడి లేదు.

ఇక నిలబడలేక, తలుపు తోసుకుని లోపలకు వెళ్ళాడు. అక్కడ, కట్టుకోవలసిన కంచి పట్టు చీరను చుట్టబెట్టుకోలేక సతమతమై పోతోంది. సవ్వడి కాగానే చటుక్కున తలెత్తి చూచి, మగవానినీడ తనమీదపడగానే సిగ్గుతో ముడుచుకపోయింది.

"ఏవోయ్! నీ సింగారింపు కాలేదా?" అనేసి ముకుందరావు నవ్వాడు.

ఆపిల్ల చురుకు చూపులు చూసింది.

"ఆడపిల్లలు ఏకాంత ప్రదేశంలో చీర కట్టుకుంటూఉంటే చెప్పాపెట్టకుండా, చేసుకున్న వాడైనా రావడం తప్పే కావచ్చుగాక! అవతల పార్టీకి వేళ మించితే, టీనీళ్ళ మాటటుంచి అసలువాళ్ళే కనిపించకపోయే ప్రమాదముంది. అందుకే నిన్ను హెచ్చరించడానికి వస్తే, నువ్వు కంచిపట్టు చీరతో కంగారు పడుతున్నావు. పట్టుపట్టు! చేసుకున్న వాడికి తప్పదుమరి -" అంటూ చీర చేతిలోకి తీసుకుని, పుత్తడిబొమ్మలాంటి పూర్ణిమ సిగ్గుతో నగమైపోతూంటే, ముకుందరావు అందంగా, అతి నాజూగ్గా, అలవోకగా చీర కట్టేశాడు.

పూర్ణిమ ఆ తరువాత పకపకా నవ్వేసింది.

"భలేవారేమీరు! చీర కట్టడంకూడా చేతనౌనన్నమాట! మరి ఇంతకాలమూ చెప్పేరు కారేం? భలే గొప్పగా కట్టేశారే!" అని పొగడడం ప్రారంభించింది.

ముకుందరావు గర్వపడలేదు. నవ్వలేదు. "ఊఁ-బయలుదేరవోయ్!" అనిమాత్రం అన్నాడు.

ఆ తంట చక్కగా కారులో కూచుని ఆంజనేయరావుగారింటికొచ్చేసరికి సరిగా పార్టీ ప్రారంభం అవబోతూవుంది.

ఇక్కడ ఆంజనేయరావుగారంటే ఎవరో చెప్పక తప్పదు. ఆయన ముకుందరావు అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేస్తున్న డిపార్టుమెంట్‌కు డైరెక్టర్! వారి ఏకైక పుత్రికారత్నం పుట్టినరోజు పండుగ సందర్భంగా ఆనాడు విందు ఏర్పాటు చేయబడింది.



ముకుందరావు దంపతులనుచూచి ఆంజనేయరావు దంపతులు అమితానందపడ్డారు. పూర్ణిమ అందిచ్చిన గిఫ్టు ప్యాకెట్ అందుకుంటూ, కుమారి సుమన కెవ్వుమని అరిచింది.

"అబ్బో! చీర ఎంత అందంగా కట్టుకున్నారు! అద్భుతంగా ఉంది. మాక్కొంచెం నేర్పరూ! ఈకుచ్చెళ్ళు ఎంతో అందంగా తీర్చిదిద్దారు. ఓహో! ఏంనేర్పరితనం!" అంటూ ఆ పిల్ల పొగిడేసరికి పూర్ణిమ ఉబ్బితబ్బిబ్బై ఓరకంట మగనివంక చూచింది. అతగాడు అసలు ఆ సంగతి పట్టించుకోకుండా అధికారిగారితో ఆఫీసు విషయాలు మాట్లాడుతున్నాడు.

పార్టీకి హాజరైన అబలలందరూ పూర్ణిమ చుట్టూ చేరి సంకీర్తనం ప్రారంభించారు. నోళ్ళు నొప్పిపుట్టేవరకూ పొగిడారు. ఇంతా చేసీ, వారు మెచ్చుకున్నదల్లా ఆ చీర బాగుందని కాదు-చీర కట్టిన తీరు గొప్పగా వుందని. ముఖ్యంగా ఆంజనేయరావుగారి కూతురు-సుమన-ఆ గంటసేపూ ఆదే విషయంపై అనర్గళంగా పొగడ్తలు కురిపించేసింది.

తీయగా తిని, చల్లగా తాగి, గంపెడు వక్కపొడి నమిలి అతిథులంతా చీకటితో బాటు ఎవరిళ్ళకు వారు చేరుకున్నారు. రాత్రి పదకొండో గంట కొడుతూండగా, పూర్ణిమ ముకుందరావును ముచ్చటగా చూస్తూ- "పార్టీకి వచ్చినవాళ్ళంతా మీ నేర్పును తెగ మెచ్చుకున్నారు సుమండీ! అయినా నాకు తెలియకడుగుతాను-ఇంత చక్కగా చీర కట్టడం ఎలా నేర్చుకున్నారండీ!" అని అడిగింది.

ముకుందరావు నవ్వేసి ఊరుకున్నాడు.

ఆ మరునాడు, మధ్యాహ్నంవేళ-ఒంటరిగా వున్నప్పుడు పూర్ణిమ నిన్నటిమాదిరి చీర కట్టుకోవాలని ప్రయత్నించి, విఫలప్రయత్నయై విసుగుని కొనితేగా కుర్చీలో కూలబడింది. ఆ సమయంలో ఆమెకుభర్తమీద చెప్పలేనంత ఈర్ష్య కలిగింది. కోపం వచ్చింది. అదేం మగాడు! ఆడదానికన్న మిన్నగా, అందంగా చీర కట్టడం నేర్చుకున్నాడు. పూర్ణిమ

కోపం, ఈర్ష్య కలుగదంలో ఆశ్చర్యంలేదు!

ఆలోచించగా, ఆలోచించగా-ముకుంద రావుకు చీరకట్టే నేర్పు అలవడడం చాలా ఆశ్చర్యంగా అనిపించిందామెకు. అతివలతో అతి సాన్నిహిత్యం కలిగితేనే తప్ప వసనాలంకరణ లాఘవం అబ్బదు.

ఆ రాత్రి ఆమె అతనిని నిలదీసి అడిగేసింది.

"మీరు నిజం చెప్పేవరకూ వదలను. పుట్టుకతో నాకు రానిది మీకెల అలవడింది? నిజం చెప్పకపోతే నామీద ఒ ్ |!"

ముకుందరావు ముసిముసి నవ్వులు నవ్వేశాడు. దాంతో ఆమెకు మరీ పట్టుదల కలిగింది. ఏదో రహస్యముం ్యా. లేకపోతే దాచుకోవలసిన అవసరం ఏ ుంటుంది!

"ఏమైనాగాని మీరు నిజ ెప్పితీరాలి! ఏ రంగసాని నేర్పింది మీ ? సరాసరి ఆవిడ దగ్గరికే వెళ్ళి వేర్చ ంటాన్నేను" అని అడిగింది పూర్ణిమ.


ముకుందరావు ముందు ఆశ్చర్యపోయాడు. ఆ తరువాత యి ా చెప్పాడు.

"చెప్పబోయేదంతా చెవుల ్పగించి విను. ఇప్పుడు నేను గెజిటెడ్ ఆఫీ రునన్నమాట మీకు తెలుసు. కాని, మన ె ్ళికాకముందు నేను ఎలా బతికానో నీకు తెలీ ు. మెట్రిక్యులేషన్ తరవాత బి.ఏ. చద డానికి నేను పర్త పొట్లు వింటే రంగసాన ్యా, విందు బోజనాలా-అన్నమాటలే నీ టికి రావు. మెట్రిక్యులేషన్ తరవాత నాన్నా, అమ్మా నన్ను అన్యాయం చేస్తే, బొంబాయి వెళ్ళిపోయి, ఓ బట్టల కొట్లో చేరాను. రాత్రి పూట ఏడోలా కాలేజీకి వెడుతూ చదువుకున్నాను. ఆ తరువాత మీ నాన్న దయవల్ల ఇంత మంచి ఉద్యోగమూ, పూర్ణిమ అనే పుత్తడిబొమ్మా దొరికాయి".

మధ్యలో అడ్డొచ్చి "ఈ కథంతా నాకెందుకు? అసలు సంగతి చెప్పండి!" అని నిలదీసింది పూర్ణిమ.

"అదే చెబుతున్నాను అబలా! నేను బట్టల కొట్లో పనిచేసే రోజుల్లో, అక్కడున్న బొమ్మలకు చీరలుకట్టిన ఈ చేతులు ఈనాడు ఈ బొమ్మకు చీరను కట్టాయి..."

పూర్ణిమ ముందు ఆశ్చర్యపోయింది. ఆ తరువాత, అమాంతం అతని నీడతో కలిసి, మరి అతన్ని మాట్లాడనీకుండా చేసింది. ♦♦




వై.
రాజబాబు

# మీ పద్యాలోపం

అల్లము కారముంద దిల
అరకు అంతము కద్దు
చీకటిన్ పిల్లికి మావు లేదు
వరి బియ్యము మాపులయందు తీయనౌ
బెల్లము చేదు మానదు
దిల వేము సుధానిధి
చందమామ కల్ నల్లగనుండు
కోయిల వనమ్ముల నుండు కిరాత జాతియే!

ఆచార్య ఆత్రేయ

అల్లము కారము
(వు)ండ దిల అరకు అంతము
(క)ద్దు చీకటిన్ పిల్లికి మావు
(లే)దు వరి బియ్యము మాపులయందు
తీయనౌ బెల్లము
(చే)దు మాన దిల వేము
(సు)ధానిధి చందమామ
(క)ల్ నల్లగ నుండు కోయిల
(వ)నమ్ముల నుండు కిరాత జాతియే!